ఓటింగ్‌ను తప్పనిసరి చేసే ప్రతిపాదన లేదు

లోక్ సభకు తెలిపిన కేంద్రం

న్యూఢిల్లీ: ఎన్నికల్లో ఓటు వేయడాన్ని తప్పనిసరి చేసే ప్రతిపాదన లేదని కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ శుక్రవారం తెలిపారు. ప్రజలకు ఉచిత తాయిలాల పంపిణీపై రాజకీయ పార్టీలు ఇచ్చే ఎన్నికల హామీలను కట్టడి చేసే ఆలోచన లేదని చెప్పారు. లోక్‌సభలో అడిగిన ప్రశ్నలకు ఆయన వేర్వేరుగా ఇచ్చిన లిఖితపూర్వక సమాధానాల్లో ఈ వివరాలను వెల్లడించారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో 65.79 శాతం ఓట్లు నమోదైనట్లు తెలిపారు. అస్సాంలో అత్యధికంగా, బీహార్‌లో అత్యల్పంగా ఓట్లు పోలయ్యాయని చెప్పారు.

రష్యాలోకి ఉక్రెయిన్ బలగాలు

- కుర్స్క్‌లో 30 కిలోమీటర్లు చొచ్చుకెళ్లిన దళాలు
- ఆర్టిలరీ, డ్రోన్లతో దాడులు.. రష్యా అప్రమత్తం
- ఎమర్జెన్సీ ప్రకటించిన పుతిన్ సర్కారు
- సురక్షిత ప్రాంతాలకు 3 వేల మంది తరలింపు
- కీవ్ దళాలను అడ్డుకునేందుకు భారీగా బలగాల మోహరింపు

ఈ నెల 7న ఉక్రెయిన్ దాడిలో తగలబడుతున్న కుర్స్క్‌లోని ఓ భవనం

కీవ్/మాస్కో, ఆగస్టు 9: గత రెండేండ్లకు పైగా సాగుతున్న రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో సీన్ రివర్స్ అయింది. మొదట సైనిక చర్య పేరుతో రష్యా సైన్యం ఉక్రెయిన్ భూభాగంలోకి చొరబడి, విధ్వంసం సృష్టించగా.. ఇప్పుడు ఉక్రెయిన్ బలగాలు రష్యా భూభాగంలోకి 30 కిలోమీటర్ల మేర వెళ్లిపోవడం కీలకంగా మారింది. శత్రు భూభాగంలోకి చొచ్చుకెళ్లడమే కాకుండా ఆర్టిలరీ, డ్రోన్ దాడులను కూడా ఉక్రెయిన్ దళాలు చేపట్టాయి. రష్యా భూభాగంలోకి వెళ్లిన ఉక్రెయిన్ బలగాల సంఖ్య వెయ్యికి పైగా ఉండే అవకాశం ఉన్నదనే ప్రచారం జరుగుతున్నది. వీరంతా ఈశాన్య ఉక్రెయిన్‌లోని సుమీ ఒబ్లాస్ట్ రీజియన్ నుంచి వెళ్లి, రష్యాలోని కుర్స్క్ ఒబ్లాస్ట్‌ను తమ అధీనంలోకి తీసుకొన్నట్టు తెలుస్తున్నది. తాజా పరిణామాల నేపథ్యంలో కుర్స్క్ రీజియన్‌లో రష్యా ఫెడరల్ స్థాయి ఎమర్జెన్సీని విధించింది. ఉక్రెయిన్ బలగాలను మరింత ముందుకు వెళ్లనీయకుండా అక్కడకు పెద్దయెత్తున సైనికుల మోహరింపు చేపట్టింది. సరిహద్దు నుంచి 10 కిలోమీటర్ల దూరంలోని సుజ్దా పశ్చిమ శివార్లలో రెండు దేశాల మధ్య సైనికుల మధ్య యుద్ధం జరుగుతున్నదని రష్యా రక్షణ శాఖ వెల్లడించింది. కుర్స్క్ నుంచి 3 వేల మందికి వరకు ఇతర ప్రాంతాలకు తరలించినట్టు గవర్నర్ అలెక్సీ స్మిర్‌నోవ్ తెలిపారు. తమ ప్రాంతాన్ని కాపాడుకొనేందుకు రాకెట్ లాంచర్లు, ఆర్టిలరీ, ట్యాంకులు, హెవీ ట్రక్కులు వంటి ఆయుధాలను పంపిస్తున్నట్టు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

ఉక్రెయిన్ లక్ష్యంపై అస్పష్టత

ఉక్రెయిన్ చేపట్టిన ఈ ఆపరేషన్‌కు సంబంధించిన ఉద్దేశంపై అస్పష్టత నెలకొన్నది. అయితే యుద్ధం ప్రారంభమైన 2022, ఫిబ్రవరి నాటి నుంచి ఉక్రెయిన్ తాజాగా చేపట్టిన ఈ ఆపరేషన్ రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు పెద్ద సవాల్‌గా మారిందనే విశ్లేషణలు వస్తున్నాయి. అయితే తాజా పరిణామంపై ఉక్రెయిన్ నుంచి ఎలాంటి అధికారిక స్పందన రాలేదు. అయితే దీని ద్వారా యుద్ధం నెమ్మదిగా రష్యా భూభాగంలోకి ప్రవేశించిందని ఆ దేశం గ్రహిస్తుందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సలహాదారు మైహైలో పేర్కొన్నారు. ఉక్రెయిన్ ఏమీ చెప్పనప్పటికీ, దానికి ఒక స్పష్టమైన లక్ష్యం ఉన్నట్టు కనిపిస్తున్నదని రక్షణ విశ్లేషకులు మథ్యూ బౌలేగ్ అభిప్రాయపడ్డారు. యుద్ధ ట్యాంకులు, సాయుధ వాహనాలతో ఉక్రెయిన్ బలగాలు రష్యా భూభాగంలోకి 35 కిలోమీటర్ల వరకు వెళ్లాయని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్టడీ ఆఫ్ వార్(ఐఎస్‌డబ్ల్యూ) అనే సంస్థ పేర్కొన్నది.

రష్యా సైన్యంలో 69 మంది భారతీయులు

రష్యా ఆర్మీలో పనిచేస్తున్న 69 మంది భారతీయుల విడుదల కోసం ఎదురుచూస్తున్నామని భారత విదేశాంగ మంత్రి జైశంకర్ తెలిపారు. వారిలో చాలామంది భారత్‌లోని కొందరు ఏజెంట్లు, మాయగాళ్ల మాటలను నమ్మి అక్కడకు వెళ్లి ఆర్మీలో చిక్కుకుపోయారని ఆయన చెప్పారు. మోసపు మాటలను నమ్మి రష్యా ఆర్మీలో చేరిన మన దేశ పౌరులను విడిచిపెట్టకపోతే ఆ దేశం నుంచి చవక చమురు కొనుగోలును భారత్ నిలిపివేస్తుందా? అని హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ శుక్రవారం రాజ్యసభలో అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. అలా వారిని మోసగించి రష్యాకు పంపిన 19 మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేసినట్టు చెప్పారు. మొత్తం 91 మంది భారతీయులు రష్యా ఆర్మీలో నియమితులయ్యారని, వారిలో ఎనిమిది మంది మరణించగా, 14 మంది ప్రభుత్వ సహకారంతో వెనక్కి వచ్చారని, మిగిలిన 69 మంది పౌరులను రప్పించడానికి కేంద్రం కృషి చేస్తున్నదని చెప్పారు.

టెల్ అవీవ్‌కు విమాన సర్వీసులు నిలిపివేత

ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతుండటంతో టెల్ అవీవ్‌కు విమాన సేవలను నిరవధికంగా నిలిపివేసినట్లు ఎయిరిండియా తెలిపింది. తదుపరి నోటీసు వరకు న్యూఢిల్లీ-టెల్ అవీవ్ మధ్య విమానాలను నడపమని చెప్పింది.

మాల్‌పై రష్యా దాడి.. 11 మంది మృతి

మరోవైపు తాజా పరిణామాల నేపథ్యంలో తూర్పు ఉక్రెయిన్‌లోని కొస్టియాంటినివ్కాలో ఓ మాల్‌పై రష్యా క్షిపణి దాడి చేసింది. ఈ ఘటనలో 11 మంది చనిపోగా, 44 మందికి గాయాలయ్యాయని స్థానిక అధికారులు వెల్లడించారు. రద్దీ ప్రాంతంపై రష్యా మరోసారి దాడికి పాల్పడిందని డొనెట్స్క్ రీజనల్ హెడ్ ఫిలాస్కిన్ అన్నారు. గత ఏడాది సెప్టెంబర్‌లో ఇదే పట్టణంలోని మార్కెట్‌పై రష్యా జరిపిన దాడిలో 17 మంది మరణించారు.



ఆఫ్రికన్ దేశాలను వణికిస్తున్న మంకీపాక్స్

- 15 వేల మందికి సోకిన వ్యాధి

న్యూఢిల్లీ: ఆఫ్రికా దేశాలను మంకీపాక్స్ వ్యాధి వణికిస్తున్నది. ఇప్పటివరకు 15 ఆఫ్రికా దేశాలకు వ్యాపించిన ఈ వ్యాధి కారణంగా 500 మంది మరణించగా, 15 వేల మంది దీని బారిన పడ్డారు. దీంతో అప్రమత్తమైన ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) వ్యాధి తీవ్రత ప్రజా ఆరోగ్య అత్యవసర స్థితికి దారితీస్తుందో లేదో నిర్ణయించడానికి అత్యవసర సమావేశాన్ని నిర్వహించింది. గతంలో ఈ వ్యాధి జాడలు లేని కెన్యా, ఉగాండా, రువాండా, బురుండి దేశాలు కూడా ఈసారి ఈ వ్యాధి బారిన పడ్డాయి. వేగంగా ఈ వ్యాధి వ్యాప్తి చెందడంపై డబ్ల్యూహెచ్‌వో డైరెక్టర్ జనరల్ టెడ్రాస్ అధనామ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వ్యాధి జంతువులతో ప్రత్యక్ష సంబంధాల ద్వారా వ్యాపిస్తుంది. ఉడుతలు వంటి చిన్న ప్రాణుల ద్వారా కూడా ఇది సోకుతుందని నిపుణులు తెలిపారు. అయితే కొత్త వేరియంట్ మానవుల ద్వారా ఒకరి నుంచి మరొకరికి సంక్రమిస్తుందని చెప్పారు.

ఇరాక్‌లో బాలికల కనీస వివాహ వయసు 9కి తగ్గింపు!

పార్లమెంట్‌లో ప్రభుత్వం బిల్లు

బాగ్దాద్, ఆగస్టు 9: బాలికల కనీస వివాహ వయసును 18 నుంచి 9 ఏండ్లకు తగ్గిస్తూ ఇరాక్ ప్రభుత్వం పార్లమెంట్‌లో బిల్లును ప్రవేశపెట్టింది. ఈ ముసాయిదా బిల్లు ప్రకారం బాలుర వివాహ వయసును 15కు తగ్గించారు. ఇరాక్ ప్రవేశపెట్టిన ఈ కొత్త బిల్లు దేశాన్ని తిరోగమనంలోకి నెట్టేస్తుందని హ్యూమన్ రైట్స్ వాచ్ (హెచ్‌ఆర్‌డబ్ల్యూ) పరిశోధకుడు సారా శాన్‌బార్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ బిల్లు పౌరుల ప్రాథమిక హక్కులను దెబ్బతీస్తుందని తెలిపారు. ఇరాక్‌లో పెద్ద ఎత్తున బాల్య వివాహాలు జరుగుతున్నాయని మొదటి నుంచి ఆరోపణలున్నాయి. యునిసెఫ్ నివేదిక ప్రకారం ప్రస్తుతం 20 నుంచి 24 ఏండ్ల మధ్య ఉన్న వారిలో 28 శాతం మందికి 18 ఏండ్లకు ముందే వివాహం అయ్యింది. అలాగే ఏడు శాతం మందికి 15వ ఏడు వచ్చిన వెంటనే పెండ్లి జరిపించారు.

సీఏఏకు ఈ పత్రాలు సమర్పించండి

- కేంద్ర హోం శాఖ స్పష్టత

న్యూఢిల్లీ: పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) కింద భారత పౌరసత్వానికి దరఖాస్తు చేసుకునే వారి నిబంధనల పరిధిని కేంద్రం విస్తరించింది. అఫ్గానిస్థాన్, బంగ్లాదేశ్, పాకిస్థాన్‌కు చెందిన పీడిత మైనారిటీ వర్గానికి చెందిన వారు పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకునేందుకు సమర్పించాల్సిన డాక్యుమెంట్ల గురించి స్పష్టతనిచ్చింది. దరఖాస్తుదారుల తల్లిదండ్రులు, తాతలు, ముత్తాతలు పై మూడు దేశాలకు చెందిన ఒక దానిలో పౌరులుగా ఉన్నారని రుజువు చేస్తూ మన దేశంలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, లేదా పాక్షిక న్యాయవ్యవస్థ జారీ చేసే ఏదైనా పత్రాన్ని ఆమోదిస్తామని కేంద్ర ప్రభుత్వం వివరణ ఇచ్చింది. సీఏఏ, 2019కు సంబంధించి పలు సందేహాలు రావడంతో కేంద్ర హోం శాఖ దీనిపై వివరణ ఇచ్చింది. దరఖాస్తుదారుల తల్లిదండ్రులు, తాతలు, ముత్తాతలు పై మూడు దేశాలకు చెందిన వారంటూ రుజువుచేస్తే చాలని గతంలో ఉండగా, తాజాగా దీనిపై ఇచ్చిన వివరణ ప్రకారం సదరు పత్రాలు దేశంలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పాక్షిక న్యాయవ్యవస్థలు జారీ చేసి ఉండాలని స్పష్టం చేసింది.

వయనాడ్‌లో వింత శబ్దాలు

- భయాందోళనలో ప్రజలు

వయనాడ్: కొండచరియలు విరిగిపడి ఘోర విపత్తును ఎదుర్కొంటున్న వయనాడ్‌వాసులను భూమిలో నుంచి వినిపించిన వింత శబ్దాలు భయాందోళనలకు గురి చేశాయి. వైతిరి తాలుకాలోని అంబలవయల్ గ్రామంలో శుక్రవారం భూమి నుంచి భారీ శబ్దాలు వినిపించాయి. దీంతో ప్రజలకు ఏం జరుగుతోందో అర్థం కాక ఆందోళనకు గురయ్యారు. ముందుజాగ్రత్త చర్యగా ఈ ప్రాంతంలోని ప్రజలను సురక్షిత ప్రాంతానికి తరలించినట్టు వయనాడ్ జిల్లా కలెక్టర్ డీఆర్ మేఘశ్రీ తెలిపారు. ఇప్పటివరకు భూమిలో కదలికలు జరిగినట్టు ఎలాంటి సూచనలు లేవని కేరళ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది.

బ్రెజిల్‌లో కుప్పకూలిన విమానం

- 62 మంది ప్రయాణికుల మృతి

బ్రెసిలియా: బ్రెజిల్‌లో ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకొన్నది. 62 మందితో వెళ్తున్న ఓ విమానం శుక్రవారం విన్హెడో పట్టణంలో కూలిందని స్థానిక టీవీ స్టేషన్ గ్లోబో న్యూస్ వెల్లడించింది. విమానంలోని ప్రయాణికులందరూ మృతిచెందినట్టు స్థానిక అధికారులు వెల్లడించారు. వోపాస్ లిన్హాస్ ఏరియాస్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం పరన రాష్ట్రంలోని కాస్కవెల్ నుంచి సావో పాలోలోని గువారుల్హోస్ వెళ్తుండగా ఈ దుర్ఘటన జరిగిందని వెబ్‌సైట్ జీ1 పేర్కొన్నది. విన్హెడోలో విమానం కూలిన విషయాన్ని సావో పాలో రాష్ట్ర అగ్నిమాపక విభాగం ధ్రువీకరించింది. ఘటనాస్థలికి బృందాలను పంపినట్టు తెలిపింది. విమాన ప్రమాదానికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో పోస్టు అయింది. విమానం చెట్లలోకి పడిపోవడం, పెద్దయెత్తున నల్లటి పొగ ఆవరించడం కనిపించింది.

నీటివనరులను సమర్థంగా వినియోగించుకోవాలి

- రాష్ట్రాలు పరస్పరం సహకరించుకోవాలి
- 'ఇండియా వాటర్ వీక్' సన్నాహక భేటీలో ఎన్‌డబ్ల్యూడీఏ చైర్మన్ భూపాల్ సింగ్

హైదరాబాద్, ఆగస్టు 9 (నమస్తే తెలంగాణ): నీటివనరులను సంరక్షించుకోవడంతోపాటు వాటిని సమర్థంగా వినియోగించుకోవాలని, అందుకు రాష్ట్రాల మధ్య పరస్పర సహకారం అవసరమని జాతీయ నీటి అభివృద్ధి సంస్థ (ఎన్‌డబ్ల్యూడీఏ) చైర్మన్ భూపాల్ సింగ్ స్పష్టం చేశారు. నీటివనరుల సంరక్షణపై అవగాహన కల్పించేందుకు కేంద్ర జలశక్తి శాఖ ఏటా 'ఇండియా వాటర్ వీక్' (ఐడబ్ల్యూడబ్ల్యూ) పేరుతో వారోత్సవాలను నిర్వహిస్తున్నది. అందులో భాగంగా ఈ ఏడాది 'నీటి అభివృద్ధి-నిర్వహణలో సమిష్టి భాగస్వామ్యం-సహకారం' అనే థీమ్‌తో వచ్చే నెల 17-29 వరకు ఢిల్లీలో నిర్వహించతలపెట్టిన 8వ వారోత్సవాలకు సంబంధించిన సన్నాహక సమావేశాన్ని శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించారు. గోదావరి నదీ యాజమాన్య బోర్డు (జీఆర్‌ఎంబీ) చైర్మన్ ముఖేశ్ కుమార్ సిన్హా చేతులమీదుగా ప్రారంభమైన ఈ కార్యక్రమంలో భూపాల్ సింగ్ మాట్లాడుతూ.. రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయంతో నీటిసమస్యలను పరిష్కరించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా నదుల అనుసంధాన ప్రాజెక్టులను ఉదాహరించారు. కార్యక్రమంలో కృష్ణా నదీ యాజమాన్య బోర్డు చైర్మన్, పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అతుల్ జైన్, రాష్ట్ర ఇరిగేషన్ శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఈఎన్సీ అనిల్ కుమార్, సీఈ మోహన్ కుమార్, ఈఈ సుబ్రహ్మణ్య ప్రసాద్, చీఫ్ ఇంజినీర్ దేవేందర్‌రావు, ఎన్‌డబ్ల్యూడీఏ డీడీ లలిత, వివిధ రాష్ట్రాల అధికారులు, కేంద్ర ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆగస్టు 20 నుంచి ఓటరు జాబితా సవరణ

అక్టోబర్ 29 నుంచి దరఖాస్తుల స్వీకరణ

హైదరాబాద్, ఆగస్టు 9 (నమస్తే తెలంగాణ): ఓటరు జాబితా సవరణ షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈనెల 20వ తేదీ నుంచి ఓటరు జాబితా సవరణ ప్రారంభమై జనవరి 6న తుది జాబితా ప్రకటనతో ముగియనుంది. ఆగస్టు 20 నుంచి అక్టోబరు 18వ తేదీ వరకు ఓటరు జాబితా సవరణలో భాగంగా బూత్ లెవల్ అధికారులు(బీఎల్‌వో)లు ఇంటింటికీ తిరిగి పేర్లను పరిశీలిస్తారు. అవసరమైతే పోలింగ్ స్టేషన్ల సర్దుబాటు, మార్పులు చేస్తారు. అధికారుల పరంగా చేయాల్సిన బాధ్యతలన్నింటినీ అక్టోబరు 28 కల్లా పూర్తి చేయనున్నారు. ముసాయిదా ఓటరు జాబితాను అక్టోబర్ 29న ప్రచురిస్తారు. అక్టోబరు 29 నుంచి నవంబర్ 28 వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు. డిసెంబర్ 24లోగా దరఖాస్తులను పరిశీలిస్తారు. తుది ఓటరు జాబితాను 2025 జనవరి 6న ప్రచురిస్తారు. 2025 జనవరి 1 నాటికి 18 ఏండ్లు నిండిన వారు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది. ఓటు హక్కు కోసం ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే వెసులుబాటును ఎన్నికల సంఘం కల్పించింది. కొత్త ఓటు, చిరునామా మార్చుకోవడం, చనిపోయిన వారి పేర్లను తొలగించడం, ఓటరు వివరాలు సవరించుకోవడానికి అవకాశాన్ని కల్పించారు.

జేపీసీలో ఇద్దరు తెలంగాణ ఎంపీలు

హైదరాబాద్, ఆగస్టు 9 (నమస్తే తెలంగాణ): వక్ఫ్ బోర్డు అధికారాల సవరణకు సంబంధించిన బిల్లుపై ఏర్పాటైన సంయుక్త పార్లమెంట్ కమిటీ (జేపీసీ)లో ఇద్దరు తెలంగాణ ఎంపీలకు చోటు దక్కింది. మొత్తం 21 మందితో కమిటీని ఏర్పాటు చేస్తూ లోక్‌సభ కార్యదర్శి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో తెలంగాణ నుంచి మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీకి చోటు దక్కింది.

శ్రీవారి సర్వదర్శనానికి 18 గంటలు

హైదరాబాద్, ఆగస్టు 9 (నమస్తే తెలంగాణ) : తిరుమలలో శ్రీవారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో 31 కంపార్టుమెంట్లు నిండిపోయాయి. టోకెన్లు లేని భక్తులకు 18 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని టీటీడీ అధికారులు వివరించారు. గురువారం స్వామివారిని 63,535 మంది భక్తులు దర్శించుకోగా..వారిలో 28,685 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 3. 81 కోట్లు వచ్చిందని తెలిపారు. ఈ నెల 10న తిరుమలలో అంగ ప్రదక్షిణ కోసం(శనివారం) మధ్యాహ్నం10 గంటలకు ఆన్‌లోన్ కోటాను విడుదల చేస్తున్నామని వెల్లడించారు. 250 అంగ ప్రదక్షిణ టోకెన్లను విడుదల చేస్తున్నామని వివరించారు.

13 వరకు దోస్త్ రిపోర్టింగ్ గడువు

హైదరాబాద్, ఆగస్టు 9 (నమస్తే తెలంగాణ): డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ గడువును అధికారులు 13 వరకు పొడగించారు. దోస్త్ స్పెషల్ ఫేజ్ అడ్మిషన్స్ కౌన్సెలింగ్‌లో సీట్లు పొందిన వారు 13 వరకు ఆన్‌లైన్ సెల్ఫ్‌రిపోర్టింగ్ చేయాలని సూచించారు. ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, కళాశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన ఒక ప్రకటనలో తెలిపారు.

మహిళల కోసం జాబ్ ఫెయిర్

హైదరాబాద్, ఆగస్టు 9 (నమస్తే తెలంగాణ): మహిళలకు ప్రత్యేకంగా నిర్వహించిన జాబ్ ఫెయిర్‌లో 300 మందికిపైగా ఉద్యోగాలు పొందారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐకియా, రిలయన్స్, నిప్పన్ లైఫ్ ఇన్సూరెన్స్, మెడ్‌ప్లస్, టాటా మోటార్స్, మ్యాక్స్, గోపిజ్జా, కేఎస్ బేకర్స్ కంపెనీల్లో ఉద్యోగాలు సాధించారు. తెలంగాణ డిజిటల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్, వీహబ్ సంయుక్తంగా జూబ్లీహిల్స్‌లోని బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో జాబ్‌మేళా నిర్వహించాయి. 4వేల మంది మహిళలు హాజరయ్యారు.

రేవంత్ తమ్ముడిపై అరెస్టు వారెంట్?

న్యూజెర్సీ సుపీరియర్ కోర్టు జారీ

58,500 డాలర్లు అప్పు తీసుకొని తిరిగి ఇవ్వలేదని బాధితుడు డేవిడ్ ఆరోపణ

ఎనుముల కొండల్‌రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 9 (నమస్తే తెలంగాణ): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తమ్ముడు ఎనుముల కొండల్‌రెడ్డిపై అమెరికా కోర్టు వారెంట్ జారీ చేసినట్టు తెలిసింది. కొండల్‌రెడ్డి దంపతులు ప్రవాస భారతీయుడి నుంచి అప్పు తీసుకొని తిరిగి చెల్లించకపోవడంతో, సదరు ఎన్నారై కోర్టును ఆశ్రయించగా, కొండల్‌రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదైనట్టు సమాచారం. ఇదంతా నిజమేనని బాధితుడు డేవిడ్ ఒక యూట్యూబ్ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. వివరాలు బాధితుడి మాటల్లోనే.. '1972లో అమెరికాకు వచ్చి ఇక్కడే స్థిరపడ్డాను. నా మేనల్లుడు రఘోత్తంకు ఎరుపుల కన్సల్టింగ్ సంస్థ ద్వారా కొండల్‌రెడ్డి పరిచమయ్యారు. రఘోత్తం, కొండల్‌రెడ్డి కలిసి కొంత కాలం కన్సల్టింగ్ సంస్థను నడిపారు. మనస్పర్థలు, వివాదాల కారణంగా విడిపోయారు. సొంతంగా బిజినెస్ పెడతామంటూ కొండల్‌రెడ్డి దంపతులు డబ్బుల కోసం నన్ను సంప్రదించారు. వారిపై సానుభూతితో 58,500 అమెరికా డాలర్లు ఇచ్చాను. వారిచ్చిన చెక్కులు బౌన్స్ అయ్యాయి. దాంతో ఆధారాలతోసహా న్యూజెర్సీ సుపీరియర్ కోర్టులో కొండల్‌రెడ్డిపై క్రిమినల్ కేసు ఫైల్ చేశాను. విచారణ జరిపిన కోర్టు కొండల్‌రెడ్డికి వ్యతిరేకంగా తీర్పు ఇచ్చింది. అరెస్టు వారెంట్ కూడా జారీచేసింది. కొండల్‌రెడ్డి అమెరికాను విడిచి వెళ్లడంతో నాటినుంచి ఆయన ఆచూకీ కోసం పోలీసులు వెతుకుతున్నారు. ఒకవేళ కొండల్‌రెడ్డి అమెరికాకు వస్తే నేర చరిత్ర ఆధారంగా పోలీసులు అతడిని అరెస్టు చేస్తారు' అని పేర్కొన్నారు. కొండల్‌రెడ్డి తన దగ్గర అప్పు తీసుకున్నట్టు ఉన్న చెక్స్, ప్రామిసరి నోటు, కోర్టు తీర్పులు, ఇతర ఆధారాలు ఇవేనంటూ అంటూ వాటిని మీడియా చూపించారు.

హైదరాబాద్‌లో గ్రీన్ డాటా సెంటర్

రూ.3,350 కోట్లు పెట్టుబడి పెట్టనున్న ఆరమ్ ఈక్విటీ పార్ట్‌నర్స్

హైదరాబాద్, ఆగస్టు 9 (నమస్తే తెలంగాణ): రాష్ర్టానికి పెట్టుబడులను ఆకర్షించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి అమెరికాలో విస్తృత ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో ఇప్పటికే 11 కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెంట్టేందుకు ముందుకొచ్చాయి. తాజాగా హైదరాబాద్‌లో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత గ్రీన్ డాటా సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్టు ఆరమ్ ఈక్విటీ పార్ట్‌నర్స్ సంస్థ ప్రకటించింది. ఇందుకోసం దశలవారీగా 400 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.3,350 కోట్ల) పెట్టుబడి పెట్టనున్నట్టు వెల్లడించింది. ఈ సంస్థ చైర్మన్ వెంకట్ బుస్సా శుక్రవారం అమెరికాలో సీఎం రేవంత్, మంత్రి శ్రీధర్‌బాబుతో సమావేశమై తమ విస్తరణ ప్రణాళికలను వివరించారు. హైదరాబాద్‌లో నెలకొల్పే డాటా సెంటర్‌తో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య డిజిటల్ సేవల్లో అంతరం తగ్గడంతోపాటు ఈ-సేవ, ఈ-పేమెంట్, ఈ-ఎడ్యుకేషన్ వంటి ప్రభుత్వ సేవలు అందరికీ అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

హైకోర్టులో 101 మంది ఏజీపీల నియామకం

హైదరాబాద్, ఆగస్టు 9 (నమస్తే తెలంగాణ) : హైకోర్టులో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్లను పెద్ద సంఖ్యలో నియమిస్తూ ఏజీ ఏ సుదర్శన్‌రెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఒక్కో గవర్నమెంట్ ప్లీడర్‌కు ఇద్దరు చొప్పున, ముఖ్యమైన శాఖలు నిర్వహించే గవర్నమెంట్ ప్లీడర్లకు ముగ్గురు, నలుగురు ఏజీపీలను అటాచ్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును.

ఇ- టెండర్ కోరుతూ ప్రకటన (http://ireps.gov.in ద్వారా) PUB/0788

దిగువ పనుల కొరకు భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, ట్రాక్షన్ డిస్ట్రిబ్యూషన్, సికింద్రాబాద్ వారు సింగిల్ ప్యాకెట్ టెండరింగ్ విధానంలో ఇ-టెండరు కోరుతున్నారు.

1. **NIT No: C/E.29/TRD/ SC/21/ 2024-25, పని పేరు:** టెండరు నం. C/E.29/TRD/ SC/ 21/ 2024-25, తేదీ: 01-08-2024. SC డివిజన్- వికారాబాద్-పార్లి సెక్షన్ కమలానగర్ వద్ద రెండు అదనపు లూప్ లైన్లు ఏర్పాటు చేయుటకు సంబంధించి TRD ఏర్పాట్లు. **అంచనా వ్యయం: రూ. 1,13,97,200.57, పూర్తి చేయు కాలం:** 120 రోజులు, **ముగింపు తేదీ:**03.09.2024న, 15.00 గం.

1) బిడ్ డాక్యుమెంటు మరియు ఇతర వివరాల కొరకు వెబ్‌సైట్ http:// ireps.gov.inకు లాగిన్ కాగలరు.
2) టెండరుదార్లు ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనవలెను మరియు మ్యాన్యువల్ ఆఫర్లు పరిశీలించబడవు.
3) టెండరు ఫారం ధర &బయానాను ఆన్‌లైన్ చెల్లింపుల ద్వారా మాత్రమే చెల్లించాల్సిందిగా కాగోరు టెండరు దారులందరు కోరబడుచున్నారు.
4) GSTIN ఐడెంటిఫికేషన్ నెం.లు పొందవల్సిందిగా మరియు తమ ఆఫర్లతో పాటు దాఖలు చేయవల్సిందిగా కాగోరు టెండరు దారులందరు కోరబడుచున్నారు.
5) టెండరు దాఖలుచేయు కాలవ్యవధి యొక్క ప్రారంభ తేదీ వరకు టెండరుదారు ఏదేని సవరణల (ఆన్‌లైన్‌పై మాత్రమే జారీచెయ్యబడును) కొరకు గమనించగలరు.

సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ / TRD/సికింద్రాబాద్

ఇ- టెండర్ కోరుతూ ప్రకటన (http://ireps.gov.in ద్వారా) PUB/0789

దిగువ పనుల కొరకు భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, ట్రాక్షన్ డిస్ట్రిబ్యూషన్, సికింద్రాబాద్ వారు సింగిల్ ప్యాకెట్ టెండరింగ్ విధానంలో ఇ-టెండరు కోరుతున్నారు.

1. **NIT No: C/E.29/TRD/ SC/22/ 2024-25, పని పేరు:** టెండరు నం. C/E.29/ TRD/ SC/ 22/ 2024-25, తేదీ: 05-08-2024. SC డివిజన్-సికింద్రాబాద్ వద్ద 3 స్టెబ్లింగ్ లైన్లు ఏర్పాటుచేయుటకు సంబంధించి TRD ఏర్పాట్లు. **అంచనా వ్యయం: రూ. 1,99,42,281.81, పూర్తి చేయు కాలం:** 120 రోజులు, **ముగింపు తేదీ:** 02.09.2024న, 15.00 గం.

1) బిడ్ డాక్యుమెంటు మరియు ఇతర వివరాల కొరకు వెబ్‌సైట్ http:// ireps.gov.inకు లాగిన్ కాగలరు.
2) టెండరుదార్లు ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనవలెను మరియు మ్యాన్యువల్ ఆఫర్లు పరిశీలించబడవు.
3) టెండరు ఫారం ధర &బయానాను ఆన్‌లైన్ చెల్లింపుల ద్వారా మాత్రమే చెల్లించాల్సిందిగా కాగోరు టెండరు దారులందరు కోరబడుచున్నారు.
4) GSTIN ఐడెంటిఫికేషన్ నెం.లు పొందవల్సిందిగా మరియు తమ ఆఫర్లతో పాటు దాఖలు చేయవల్సిందిగా కాగోరు టెండరు దారులందరు కోరబడుచున్నారు.
5) టెండరు దాఖలుచేయు కాలవ్యవధి యొక్క ప్రారంభ తేదీ వరకు టెండరుదారు ఏదేని సవరణల (ఆన్‌లైన్‌పై మాత్రమే జారీచెయ్యబడును) కొరకు గమనించగలరు.

సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ / TRD/సికింద్రాబాద్

టెండరు ప్రకటన PUB/0790

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజినల్ సిగ్నల్ & టెలికాం ఇంజినీర్, సికింద్రాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు దిగువ పనుల కొరకు 27.08.2024న 15.00 గంటల వరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా బహిరంగ టెండర్లు కోరుచున్నారు. టెండర్ తేది: 02.08.2024

1, **టెండరు** నం. C_SG_36_ 508, తేదీ: 02-08-2024. **పని పేరు: 1.** వికారాబాద్-పార్లి సెక్షన్‌పై మర్పల్లి వద్ద మూడు అదనపు లూప్ లైన్లు ఏర్పాటు చేయుటకు సంబంధించి సిగ్నల్ & టెలికాం ఏర్పాట్లు. **2.** వికారాబాద్-పార్లి సెక్షన్‌పై భల్కి వద్ద రెండు అదనపు లూప్ లైన్లు ఏర్పాటు చేయుటకు సంబంధించి సిగ్నల్ & టెలికాం ఏర్పాట్లు. **3.** వికారాబాద్-పార్లి సెక్షన్‌పై కమలానగర్ వద్ద రెండు అదనపు లూప్ లైన్లు ఏర్పాటు చేయుటకు సంబంధించి సిగ్నల్ & టెలికాం ఏర్పాట్లు. **సుమారు విలువ:** రూ. 9,74,19,710.86/-, **బిడ్ సెక్యూరిటీ/ బయానా:** రూ. 6,37,100/-, **టెండరు బుక్ ధర:** రూ. 0/-

తదుపరి వివరాలకు వెబ్‌సైట్ **www.ireps.gov.in**ను దర్శించండి. బిడ్ సెక్యూరిటీ/బయానా GCC 2022 ప్రకారం చెల్లించాలి.
* **IRSGCC-2022** ప్రకారం, ఇ-టెండరు ఫారాలు టెండరుదారులు అందరికి ఉచితంగా జారీ చేయబడును **(Ref: IRGCC 2022 పార్ట్-I, క్లాజ్-3)**

సీనియర్ డివిజినల్ సిగ్నల్ & టెలికాం ఇంజినీర్/కో-ఆర్డ్/ సికింద్రాబాద్

టెండరు ప్రకటన PUB/0791

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజినల్ సిగ్నల్ & టెలికాం ఇంజినీర్, సికింద్రాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు దిగువ పనుల కొరకు 27.08.2024న 15.00 గంటల వరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా బహిరంగ టెండర్లు కోరుచున్నారు.

1, **టెండరు** నం. C_SG_36_ 509, తేదీ: 06-08-2024. **పని పేరు: 1.** Her (HER) స్టేషన్ వద్ద స్టేషన్ బిల్డింగ్ రిహాబిలిటేషన్‌కు సంబంధించి సిగ్నలింగ్ ఏర్పాట్లు. **2.** ఎస్‌సి డివిజన్‌లో ప్రతిపాదిత అమృత్ భారత్ స్టేషన్ పథకం పనులకు సంబంధించి సిగ్నలింగ్ ఏర్పాట్లు. **3.** Her (HER) స్టేషన్ వద్ద స్టేషన్ బిల్డింగ్ రిహాబిలిటేషన్‌కు సంబంధించి టెలికాం ఏర్పాట్లు. **సుమారు విలువ:** రూ.76,53,845.87/-, **బిడ్ సెక్యూరిటీ/ బయానా:** రూ.1,53,100/-, **టెండరు బుక్ ధర:** రూ. 0/-

తదుపరి వివరాలకు వెబ్‌సైట్ **www.ireps.gov.in**ను దర్శించండి. బిడ్ సెక్యూరిటీ/బయానా GCC 2022 ప్రకారం చెల్లించాలి.
* **IRSGCC-2022** ప్రకారం, ఇ-టెండరు ఫారాలు టెండరుదారులు అందరికి ఉచితంగా జారీచేయబడును **(Ref: IRGCC 2022 పార్ట్-I, క్లాజ్-3)**

సీనియర్ డివిజినల్ సిగ్నల్ & టెలికాం ఇంజినీర్/కో-ఆర్డ్/ సికింద్రాబాద్

టెండరు నోటీసు నం. 85/2024 స్టోర్స్ ఐటమల సరఫరా ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన PUB/0797

దిగువ టెండర్లు ఆన్‌లైన్ ద్వారా విడుదల చేయబడినవి. టెండరుదార్లు వెబ్‌సైట్ **www.ireps.gov.in**ను దర్శించి, వారి ఆఫర్లను ఆన్‌లైన్‌లో దాఖలు చేయాలి. టెండరు వివరణ, పరిమాణం, బయానా, SDను వెబ్‌సైట్‌లో చూడవచ్చును. మాన్యువల్‌గా దాఖలు చేసిన ఆఫర్లు అంగీకరించబడవని గమనించగలరు. పోస్టు ద్వారా పంపిన ఆఫర్లు పరిశీలించ బడవు. **టెండరు ముగింపు సమయం టెండరు గడువు తేదీన 14.30 గం.లు.** ''అన్ని దేశీయ ఆఫర్ల కొరకు EMD, **www.ireps.gov.in** లో లభించే విధంగా వయా ఆన్‌లైన్ సిస్టమ్ ద్వారా మాత్రమే అంగీకరించబడతాయి.

టెండర్ నం.	సంక్షిప్త వివరణ
Lh246398	సరఫరా, స్థాపన, పరీక్షించుట మరియు పని చేయించుట
60246822	T-8979 నుండి 8982 వరకు షార్ప్ కర్వ్స్ కొరకు స్లీపర్స్
81241443	పెనిట్రేట్ సిస్టమ్
90.24.1041	I.S ఈక్వల్ లెగ్ యాంగిల్ సైజు 40x6mm
Lh246341	హై సామర్థ్యపు 500 AMP 750 VOLTS
29241041	ఎలాస్టిక్ రింగ్ (అక్లాతన్ రింగ్) RDSO ప్రకారం
6024PT030	దిరైలింగ్ స్విచ్ T-6068 సేకరణ
56245124	బ్లాక్ ప్రొవైడింగ్ యాగ్జిల్ కౌంటర్
91241125A	అల్యూమినియం చెకర్డ్ షీట్
46245013	PTFE రకం షార్ట్ న్యూట్రల్
38242366A	కొత్త డోర్‌వే స్టిప్ఫరింగ్
66246337	రోలర్స్ సేకరణ
45241003	బ్లైండ్ సాకెట్ పూర్తి అసెంబ్లీ
66246518	ఫిల్టర్ ఎలిమెంట్ సేకరణ
54241139	బూమ్ అసెంబ్లీ
56245028B	50pair x 0.5mm సేకరణ
31242143	18 నెలలకు ఓవర్‌హాలింగ్ కిట్స్
56245122	హై అవైలబిలిటీ సింగిల్ సెక్షన్ డిజిటల్ యాగ్జిల్
56241244	ఎలక్ట్రికల్ లిఫ్టింగ్ కొరకు కౌంటర్ వేయిట్
45241055	140V.AC 450mm స్వీప్ రైల్వే క్యారేజ్ ఫ్యాన్
42241482	400A ZS కప్లింగ్ కొరకు స్పేర్ కిట్
56241199	200AH లో మెయింటెనెన్స్ లీడ్ యాసిడ్
56245126	SMPS బేస్డ్ ఇంటిగ్రేటెడ్ పవర్ సరఫరా

గమనిక: టెండర్ తెరచు గడువు తేదీలు: తేది: 19.08.2024న క్ర.సం.01, తేది: 27.08.2024న క్ర.సం.02 మరియు 03, తేది: 28.08.2024న క్ర.సం. 04, తేది: 29.08.2024న క్ర.సం.05, తేది: 30.08.2024న క్ర.సం.06, తేది: 02.09.2024న క్ర.సం.07 నుండి 12, తేది: 03.09.2024న క్ర.సం. 13 మరియు 14, 04.09.2024న క్ర.సం. 15, 05.09.2024న క్ర.సం. 16 మరియు 17, 09.09.2024న క్ర.సం. 18, 10.09.2024న క్ర.సం.19 నుండి 21, 11.09.2024న క్ర.సం.23.

సవరణ

టెండర్ నోటీస్ నెం.84/2024 తేది: 02.08.2024, టెండర్ నెం.33.24.5004 గడువు తేది: 14.08.2024, పూర్తి వివరణ: ఆటోమెటిక్ స్మోక్/ ఫైర్ డిటెక్షన్ యొక్క సరఫరా, స్థాపన, పని చేయించుట మరియు నిర్వహణ గడువు తేదీని ప్రస్తుతమున్న దానికి బదులు 21.08.2024గా చదువుకోగలరు.

పైన తెలిపిన టెండర్లతోపాటు రూ. 25 లక్షల కంటే తక్కువ విలువ గల ఇతర టెండర్లు కూడా ఉన్నాయి. వివరాల కొరకు పై రైల్వే వెబ్‌సైట్ చూడండి.

ప్రిన్సిపల్ చీఫ్ మెటీరియల్స్ మేనేజర్/ సికింద్రాబాద్

A1018

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును.

టెండర్ల నోటీస్ నెం. CEE P-SC-2X25-BZA-OGL-24-25-05. PUB/0782

దిగువ పనుల కోసం భారత రాష్ట్రపతి తరపున చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ (ప్రాజెక్ట్స్), సికింద్రాబాద్ వారు ఇ-టెండరు (ఆన్‌లైన్) కోరుతున్నారు.

టెండర్ నెం.: CEE-P-SC-2x25-BZA-OGL-24-25-05 **పని వివరణ:** దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ డివిజన్‌లోని విజయవాడ-ఒంగోలు సెక్షన్‌లో 160 KMPH వరకు స్పీడ్ పొటెన్షియల్ పెంచడం కోసం ప్రస్తుతమున్న 25KV OHEలో OHE మోడిఫికేషన్ పని కొరకు డిజైన్, సరఫరా, స్థాపన, పరీక్షించుట మరియు పనిచేయించుట. **సుమారు విలువ:** రూ. 1786225019.15/- **ఆన్‌లైన్ ద్వారా బయానా చెల్లింపు :** (రూ.) 9081100.00/- **టెండరు ఫారం:** లేదు, **పూర్తిచేయు కాలం :** 18 నెలలు (పద్దెనిమిది నెలలు) **టెండరు తెరుచు ప్రదేశం:** సికింద్రాబాద్

1. **ఇ-టెండరు (ఆన్‌లైన్) ద్వారా టెండరు ముగింపు: సమయం:** 15.00 గం.లు **తేదీ:** 17.09.2024
2. **ఇ-టెండరు (ఆన్‌లైన్) ద్వారా టెండరు తెరుచుట: సమయం:** 15.30 గం.లు **తేదీ:** 17.09.2024

తదుపరి టెండర్ నిబంధనలు/ వివరాలు మరియు టెండర్ల దాఖలుకు మా వెబ్‌సైట్ **www.ireps.gov.in** దర్శించండి
టెండర్ డాక్యుమెంట్‌కు ఏదేని మార్పు/ సవరణ/ అనుబంధం ఉన్నచో పై వెబ్‌సైట్‌లో మాత్రమే ప్రచురించబడును.

చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ (ప్రాజెక్ట్స్), సికింద్రాబాద్

ఇ- టెండర్ కోరుతూ ప్రకటన (http://ireps.gov.in ద్వారా) PUB/0783

దిగువ పనుల కోసం భారత రాష్ట్రపతి తరపున చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ (నిర్మాణం), దక్షిణ మధ్యరైల్వే, సికింద్రాబాద్ వారు సింగిల్ ప్యాకెట్ టెండరింగ్ విధానంలో ఇ-టెండరు కోరుతున్నారు.

1. NIT No. 02-2024-25-E-GS-CN 08/08/2024 **పని పేరు:** టెండరు నం. 02-2024-25-**E-GS-CN**,SC డివిజన్‌లో BPA మరియు MMZ వద్ద PF లైటింగ్ & యార్డ్ మోడిఫికేషన్స్ పనులు మరియు కొత్తగా నిర్మిస్తున్న గూమ్టీలకు విద్యుత్ ఏర్పాట్లు మరియు LC గేట్లు AT సరఫరా ఏర్పాట్లు, పంపింగ్ ఏర్పాట్లు, పవర్ సరఫరా ఏర్పాట్లు, ట్రాక్ మెషిన్ సైడింగ్స్, సర్క్యులేటింగ్ ఏరియా, PF లైటింగ్, COP/ FOB లైటింగ్, సర్వీసు భవనాల స్టాఫ్ క్వార్టర్స్ వంటి మొదలైన బ్యాలెన్స్ పనులు. **అంచనా వ్యయం:** రూ. 8,78,95,800.00/- **బయానా:** (రూ.) 589500.00/- **టెండరు డాక్యుమెంట్ ధర:** లేదు, **పూర్తిచేయు కాలం :** 06 నెలలు, **ముగింపు తేదీ:** 02.09.2024న 15.00 గం.లు.

1) బిడ్ డాక్యుమెంటు మరియు ఇతర వివరాల కొరకు వెబ్‌సైట్ **http://ireps.gov.in**కు లాగిన్ కాగలరు.
2) బయానా మరియు టెండరు డాక్యుమెంట్ ధరను IREPSలో ఆన్‌లైన్‌లో లభించే నెట్‌బ్యాంకింగ్/పేమెంట్ గేట్‌వే ఫెసిలిటిస్ ద్వారా మాత్రమే చెల్లించాలి.
3) టెండరు దాఖలు చేయు కాలవ్యవధిలో అనగా టెండరు ముగింపుకు ముందస్తుగా పదిహేను రోజుల్లోగా టెండరుదారులు తమ ఆఫర్లను ఆన్‌లైన్‌లో దాఖలు చెయ్యాలి.
4) టెండరు దాఖలుచేయు కాలవ్యవధి యొక్క ప్రారంభ తేదీ వరకు టెండరుదారు ఏదేని సవరణల (ఆన్‌లైన్‌పై మాత్రమే జారీచెయ్యబడును) కొరకు గమనించగలరు.

చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ (నిర్మాణం), సికింద్రాబాద్

A1009

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి